జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

14 ఏప్రిల్ 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 133


ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు

# 'ఎల్-1' గండం

## క్షేత్రస్థాయిలో కొర్రీలతో నిలిచిన క్రమబద్ధీకరణ!




**అధికారుల మధ్య సమన్వయ లోపం..**
**ఆఫీసుల చుట్టూ తిరగలేక జనం బెంబేలు**
**ఫీజులు చెల్లించినా అడుగు ముందుకు పడని వైనం**
**వెయ్యి కోట్ల రాబడి ఆశలపై నీళ్లు చల్లుతున్న అధికారుల నిర్లక్ష్యం**
**ఆగస్టు 2020 కన్నా ముందు ప్లాట్లకే అనుమతి**
**నిబంధనల మధ్య సతమతం**

**హైదరాబాద్ ఏప్రిల్ 13:** అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు క్షేత్రస్థాయిలో ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, రాయితీలు ప్రకటించినప్పటికీ.. గ్రౌండ్ లెవల్ పరిశీలనలో అధికారుల 'కొర్రీల' వల్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా హెచ్ఎండీఏ పరిధిలోని 11 జిల్లాల నుంచి సుమారు 2.90 లక్షల దరఖాస్తులు రాగా, అందులో మెజారిటీ అప్లికేషన్లు 'ఎల్-1' స్థాయిలోనే నిలిచిపోవడం గమనార్హం.

**ముగ్గురు ముగ్గురే.. కానీ ఒకేసారి రారు!**

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ సజావుగా సాగాలంటే రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలి. సదరు స్థలం చెరువులు, శిఖం భూములు లేదా

మిగతా 2లో



2

మహిళా నాయకత్వమే

# రక్షణ కవచం

**స్థానిక సంస్థల్లో 14 లక్షల మంది మహిళా నేతల స్ఫూర్తితో**
**33 శాతం రిజర్వేషన్‌తో భారత రాజకీయాల్లో నవ శకం**
**ఇక లోక్‌సభలోనూ నారీ గర్జన**
**జనగణన, డెలిమిటేషన్ వైపు అడుగులు**
**ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రాత్మక చర్చ**
**విభేదాలు వీడి సహకరించాలని ప్రధాని మోదీ పిలుపు**

దేశ భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'లో ఆయన ప్రసంగిస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలిపే ప్రక్రియలో ఒక కీలక మలుపు అని అభివర్ణించారు.



# ఆర్టికల్ 324 పవర్

**ఈసీ మౌనంపై పిటిషనర్ ధ్వజం**
**సంస్కరణల వినతిపై స్పందించని వైనాన్ని ఎండగట్టిన అశ్విని ఉపాధ్యాయ్**
**జవాబుదారీతనానికి బయోమెట్రిక్ మార్గం**
**అటెండెన్స్ నుంచి ఓటింగ్ వరకు.. సాంకేతికతే ప్రామాణికం**

2



2

# రక్తపాతం

**పండగలాంటి ప్రయాణం విషాదంగా ముగిసిన వైనం**
**ఛిద్రమైన విద్యార్థుల కలలు**
**మృతుల్లో ఇద్దరు కాలేజీ కుర్రాళ్లు.. కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**
**మృత్యుగహ్వరంలో 11 ప్రాణాలు**
**ఘటనా స్థలిలోనే ఐదుగురు..**
**ఆస్పత్రిలో ఆరుగురి పోరాటం**

# సవరణలే లక్ష్యం.. సభే వేదిక

**ఏప్రిల్ 15న విపక్షాల గర్జన**
**మహిళా బిల్లుపై ఏకాభిప్రాయ సాధనకు కాంగ్రెస్ అడుగులు**
**త్రీ-లైన్ విప్..**
**మూడు రోజుల పోరు**
**పార్లమెంట్‌లో తేల్చుకునేందుకు సిద్ధమైన హస్తం పార్టీ**
**వర్షాకాల సమావేశాల దాకా వేచి చూసే ఓపిక లేదా?**



2

# సాహసం కాదు.. నిస్సహాయత!

**విసిగిపోయిన బాధితురాలి ఆఖరి ఆయుధం**
**గ్రీవెన్స్ వేదికపై గుండె కోత**
**కారం చల్లడం వెనుక ఉన్న చేదు నిజం**
**మూడేళ్లుగా తిరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం?"**
**అధికారుల ముందు కన్నీటి పర్యంతం.**
**వ్యవస్థకు తగిలిన కారం సెగ**
**ఘటన తర్వాతే కదిలిన యంత్రాంగం..**
**హామీలకే పరిమితమా, న్యాయం జరుగుతుందా**

2





దక్షిణాది పై...

# రాజకీయ దాడి...

**జనాభా నియంత్రిస్తే.. శిక్ష విధిస్తారా?"**
**మహిళా బిల్లు ముసుగులో దక్షిణాదిపై**
**'రాజకీయ సర్జికల్ స్ట్రైక్'.. ఇది కేంద్రం కుట్ర!**
**డీలిమిటేషన్ అన్యాయంపై గళమెత్తిన సీఎం రేవంత్ రెడ్డి**
**50% సీట్లకు జీడీపీనే ప్రాతిపదిక కావాలి**

**హైదరాబాద్ ఏప్రిల్ 13:** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మహిళా బిల్లును అడ్డం పెట్టుకుని దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారం కేవలం బీజేపీ సొంత వ్యవహారం కాదని, దేశ ప్రజలందరికీ సంబంధించిన అంశమని స్పష్టం చేశారు.

మహిళా బిల్లుకు మద్దతు.. కానీ అమలులోనే మెలిక!

"33 శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తోంది. మహిళలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం ఎందుకు? ప్రస్తుతమున్న సీట్ల ప్రకారమే రాబోయే ఆరు నెలల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాత జనాభా లెక్కల ప్రాతిపదికన వెళ్లడం వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆయన విమర్శించారు.

కుటుంబ నియంత్రణ పాటిస్తే.. సీట్లు తగ్గించి శిక్షిస్తారా?

దక్షిణాది రాష్ట్రాలు బాధ్యతాయుతంగా కుటుంబ నియంత్రణను అమలు చేస్తే, ఇప్పుడు జనాభా తక్కువగా ఉన్నాయనే నెపంతో లోక్‌సభ సీట్లను తగ్గించడం అత్యంత ప్రమాదకరమని సీఎం

మిగతా 2లో

కాళేశ్వరం పునరుద్ధరణకు

# 'మిషన్ మోడ్'...

**రంగంలోకి స్టీరింగ్ కమిటీ!**
**యుద్ధప్రాతిపదికన మేడిగడ్డ మరమ్మతులు**
**కర్నల్ పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో పర్యవేక్షణ**




2

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీలను సాధ్యమైనంత త్వరగా తిరిగి వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచకుండా, శాశ్వత పరిష్కారాలతో అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల నిపుణుడు లికర్నల్ పరీక్షిత్ మెహ్రాలి కన్వీనర్‌గా ఉన్నత స్థాయి లిస్టీరింగ్ కమిటీలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# హైడ్రా దూకుడుకు హైకోర్టు బ్రేక్

**విధివిధానాలు ఖరారయ్యే వరకు కూల్చివేతలు వద్దు!**
**నోటీసులు ఇవ్వకుండా కూల్చడంపై ధర్మాసనం ఆగ్రహం**
**అధికారుల 'మొద్దునిద్ర'పై ఘాటు వ్యాఖ్యలు**

2



## ఆర్టికల్ 324 పవర్..

**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు సుప్రీంకోర్టు శ్రీకారం చుట్టింది. ఎన్నికల్లో అక్రమాలను, దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ కేంద్రాల్లో వేలిముద్రలు , ఐరిస్ బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌పై విచారణకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ తన స్పందనను తెలియజేయాలని ఆదేశించింది.

**నిజమైన ఓటరుకే ఓటు హక్కు: పిటిషనర్ వాదన**

ప్రముఖ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ప్రస్తుత ఓటింగ్ విధానంలోని లోపాలను ఎండగట్టారు ఓటర్ ఐడీ కార్డుల్లో పాత ఫోటోలు, తప్పుడు సమాచారం వల్ల క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ కష్టమవుతోంది. బయోమెట్రిక్ విధానం అమలులోకి వస్తే నకిలీ, డూప్లికేట్ ఓట్లకు తావుండదు. దీనివల్ల ఎన్నికల విశ్వసనీయత పెరుగుతుంది.ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆధార్‌ను ఇప్పటికే గుర్తింపు కార్డుగా వాడుతున్నందున, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం సాంకేతికంగా సులభమని ఆయన పేర్కొన్నారు.

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు: తదుపరి ఎన్నికల్లోనే సాధ్యం!**

జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపడుతూ కొన్ని కీలక అంశాలను ప్రస్తావించింది ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈ విధానాన్ని వర్తింపజేయలేమని కోర్టు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై భారీ ఆర్థిక భారం పడుతుందని, నిబంధనలలో మార్పులు చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. రాబోయే పార్లమెంట్ లేదా అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సాంకేతికతను తీసుకురావాలా అనే అంశంపై లోతుగా పరిశీలించాల్సి ఉందని పేర్కొంది.సుప్రీంకోర్టు ఈ కేసులో ఇచ్చే తీర్పు భారత ప్రజాస్వామ్య చరిత్రలో మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. బయోమెట్రిక్ ఓటింగ్ అమలు జరిగితే, దేశవ్యాప్తంగా 'వన్ ఓటర్ - వన్ ఓట్' నినాదం అక్షరాలా సాధ్యమవుతుంది.

## రక్తపాతం

**థానే ఏప్రిల్ 13:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ఒక సిమెంట్ మిక్సర్ వాహనాన్ని ప్రయాణికులతో వెళ్తున్న ఈకో వ్యాన్ ఢీకొన్న ఘటనలో 11 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన థానే జిల్లా, కల్యాణ్-ముర్బాద్ నేషనల్ హైవే 61పై, గోవిలి గ్రామ సమీపంలోని రైతా బ్రిడ్జి వద్ద సోమవారం ఉదయం జరిగింది. 10.45 గంటల సమయంలో ఈకో వ్యాన్ కొంతమంది ప్రయాణికులతో కల్యాణ్ నుంచి ముర్బాద్ వెళ్తోంది.ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. మిగతా ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇంకా పలువురు గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న స్థానికులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల్ని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారు. వీరిలో ఇద్దరు కాలేజీ విద్యార్థులు కూడా ఉన్నారు. ఘటన జరిగిన ప్రదేశంలో దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి.రెండు వాహనాలు ఒకదానిలోకి ఒకటి చొచ్చుకుపోయాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు గుజరాత్‌లో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించారు. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులపైకి ఓ ట్రక్కు అదుపుతప్పి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు.

## దక్షిణాదిపై రాజకీయ దాడి

హెచ్చరించారు. "పునర్విభజన తర్వాత ఉత్తరాది సీట్లు 620కి పెరుగుతుంటే, దక్షిణాది సీట్లు కేవలం 195 దగ్గరే ఆగిపోతాయి. ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం కాస్తా 412కు పెరుగుతుంది. ఇది దేశ సమగ్రతకే ముప్పు" అని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

**పన్నులు కట్టాలి.. ఢిల్లీకి వెళ్లి సలాం కొట్టాలా?**

కేంద్రానికి భారీగా పన్ను ఆదాయాన్ని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు కీలక శాఖల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదని సీఎం విమర్శించారు. "మేము పన్నులు కట్టాలి.. కానీ మాకు దక్కాల్సిన రాజకీయ ప్రాధాన్యత కోసం ఢిల్లీకి వెళ్లి సలాం కొట్టాలా? ఈ వివక్షను సహించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

**రేవంత్ రెడ్డి 'హైబ్రిడ్' ప్రతిపాదన:**

సీట్ల పెంపు విషయంలో రేవంత్ రెడ్డి కేంద్రానికి ఒక వినూత్నమైన సూచన చేశారు:

1. 50 శాతం సీట్లు:జనాభా ప్రాతిపదికన కేటాయించాలి.
2. 50 శాతం సీట్లు: దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునందిస్తున్న రాష్ట్రాలకు ప్రాధాన్యతనిస్తూ కేటాయించాలి.
3. జీడీపీ ప్రాతిపదిక:లికొత్తగా పెంచే సీట్లలో కనీసం 136 సీట్లను ఆర్థిక వృద్ధి ఆధారంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి పోరాటానికి సిద్ధం ఈ అన్యాయంపై ఊరుకునే ప్రసక్తి లేదని, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మరియు జాతీయ పార్టీలకు లేఖలు రాస్తానని సీఎం వెల్లడించారు. 2026 జనగణన తర్వాత, అన్ని పార్టీలతో చర్చించి, ప్రజా సంఘాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని, అంతవరకు ఆగడానికి 2028 వరకు సమయం ఉందని ఆయన గుర్తు చేశారు. "సీట్ల పెంపుపై మోదీకి ఏ దేవుడు చెప్పాడు?" అని ప్రశ్నిస్తూ, ఈ అంశంపై అసెంబ్లీల్లోనూ చర్చ జరగాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి

అనంతపురం :ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం వైఫ్యలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్సార్ సీపీ శ్రేణులకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ పదవులు దక్కిన పలువురు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా అనంత మాట్లాడుతూ.. సమష్టిగా పని చేస్తూ పార్టీను మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చెప్పారు. వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, రజక విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, పబ్లిసిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కాళేశ్వరం పునరుద్ధరణకు 'మిషన్ మోడ్'..

**హైదరాబాద్: ఏప్రిల్ 13:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీలను సాధ్యమైనంత త్వరగా తిరిగి వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచకుండా, శాశ్వత పరిష్కారాలతో అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల నిపుణుడు లికర్నల్ పరీక్షిత్ మెహ్రాలి కన్వీనర్‌గా ఉన్నత స్థాయి లిస్టీరింగ్ కమిటీలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**వారానికి రెండుసార్లు సమీక్ష.. రోజూ పర్యవేక్షణ**సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు స్టీరింగ్ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశం కావాలని మంత్రి నిర్దేశించారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని మంత్రి ఉత్తమ్ యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే తాను స్వయంగా పనులను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.

2027-28 లక్ష్యంగా కార్యచరణ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గుర్తించిన లోపాలను దృష్టిలో ఉంచుకుని, శాశ్వత మరమ్మతుల కోసం 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకంగా పరిగణించాలని మంత్రి సూచించారు.

అన్నారం, సుందిళ్ల: ఈ రెండు బ్యారేజీల పనులు నిర్ణీత గడువులోనే పూర్తవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మేడిగడ్డ: మేడిగడ్డ బ్యారేజీని కనీసం పాక్షికంగానైనా త్వరగా వినియోగంలోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలన్నారు.

**ఒక వారంలోగా డిజైన్లు సిద్ధం**బ్యారేజీల పునరావాస డిజైన్ల బాధ్యతను లి'ఆఫ్రి ఇండియా' సంస్థకు అప్పగించినట్లు మంత్రి తెలిపారు.వారంలోగా డిజైన్ల ప్రక్రియ పూర్తి చేయాలని, భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అధ్యయనాలు అత్యంత శాస్త్రీయంగా జరగాలని ఆదేశించారు.నిర్మాణ సంస్థలు ఎక్కడా అలసత్వం వహించకుండా, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, పరీక్షిత్ మెహ్రాతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషం ఆధ్వర్యంలోని పరీక్షలను పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర అధ్యయనం: కేవలం కుంగిపోయిన పిల్లర్లే కాకుండా మొత్తం 1.6 కి.మీ మేడిగడ్డ బ్యారేజీని నిశితంగా పరిశీలించాలని సీఎం సూచించారు.

## మహిళా శక్తికి పట్టాభిషేకం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 13:** దేశ భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'లో ఆయన ప్రసంగిస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలిపే ప్రక్రియలో ఒక కీలక మలుపు అని అభివర్ణించారు.

2029 - దేశ రాజకీయాల్లో మైలురాయి

"2023లో పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించిన 'నారీ శక్తి వందన్ అధినియమాన్ని' 2029 నాటికి పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని ప్రధాని స్పష్టం చేశారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ప్రారంభం కానున్న చర్చల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ బేధాభిప్రాయాలను పక్కనపెట్టి, దేశంలోని ప్రతి మహిళ గర్వపడేలా వ్యవహరించాలని ఆయన కోరారు.

సామాజిక న్యాయం - నినాదం కాదు, విధానం

ప్రస్తుతం దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో 14 లక్షల మంది మహిళలు సమర్థవంతంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రధాని గుర్తుచేశారు. "స్థానిక సంస్థల్లో వారి భాగస్వామ్యం చూశాం, ఇప్పుడు పార్లమెంట్ మరియు అసెంబ్లీలలో కూడా వారి ప్రాతినిధ్యం పెరగాలి. సామాజిక న్యాయం అనేది కేవలం ఒక నినాదం కాకూడదు, అది పాలనలో భాగం కావాలి" అని ఆయన ఉద్ఘాటించారు.

**డెలిమిటేషన్ ప్రక్రియపై ముందడుగు**

మహిళా రిజర్వేషన్ల అమలుకు పునాది అయిన జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్)పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రక్రియకు సంబంధించిన కీలక సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ప్రధాని సూచనప్రాయంగా తెలిపారు.భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దే ప్రయాణంలో మహిళల రాజకీయ వారసత్వ నిర్మాణం అత్యంత అవసరమని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సవరణలే లక్ష్యం.. సభే వేదిక

**బెంగళూరు ఏప్రిల్ 13:** మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబిస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. ఈ చట్టంపై అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడానికి మోదీ సర్కార్ సిద్ధంగా లేదని ఆరోపించిన ఆయన, ఏప్రిల్ 15న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

**రాజకీయ లబ్ధి కోసమే నాటకాలు**

మహిళా రిజర్వేషన్ల చట్టం (నారీ శక్తి వందన్ అధినియం) పట్ల కాంగ్రెస్ పార్టీకి పూర్తి చిత్తశుద్ధి ఉందని ఖర్గే స్పష్టం చేశారు. "మేము ఈ చట్టానికి వ్యతిరేకం కాదు, పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాం. కానీ, మోదీ ప్రభుత్వం దీనిని కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం వాడుకుంటోంది. దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి నిర్ణయాలపై విస్తృత చర్చ జరగాలి. కేంద్రం చర్చకు రాకపోతే, మేము బాధ్యత తీసుకుని అందరినీ ఏకం చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

**మాకు నీతులు చెప్పనక్కర్లేదు**

స్థానిక సంస్థల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తు చేశారు. "పంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్తులలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి అమలు చేసిన ఘనత మాది. కాబట్టి రిజర్వేషన్ల గురించి మాకు ఎవరూ నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. అధికార పక్షం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, అమలులో పారదర్శకత చూపాలి" అని ఖర్గే డిమాండ్ చేశారు.

**పునర్విభజన రాజ్యాంగంపై దాడి: సోనియా గాంధీ ఆందోళన**

ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ స్పందిస్తూ, కేంద్రం వ్యూహాల వెనుక ఉన్న అసలు కారణాలను ఎండగట్టారు. మహిళా రిజర్వేషన్ల కంటే నియోజకవర్గాల పునర్విభజన అంశం అత్యంత క్లిష్టమైనదని, ఇది రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడి అని ఆమె అభివర్ణించారు.జనాభా లెక్కలను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తూ కులగణనను పక్కదారి పట్టించాలని ప్రధాని చూస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల దాదాపు 10 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రతా చట్టం కింద తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్, తమిళనాడు ఎన్నికల సమయంలో అత్యవసరంగా సమావేశాలు నిర్వహించడం ప్రతిపక్షాలను ఆత్మరక్షణలో పడేయడానికేనని ఆమె మండిపడ్డారు.

**కాంగ్రెస్ ఎంపీలకు 'విప్' జారీ**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఏప్రిల్ 16 నుంచి 18 వరకు అత్యంత కీలకమైన చర్చలు, ఓటింగ్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభలో పార్టీ వైఖరిని బలంగా వినిపించడానికి కాంగ్రెస్ తమ ఎంపీలందరికీ త్రీ-లైన్ విప్ జారీ చేసింది. నిర్ణీత రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి సభ ముగిసే వరకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆదేశించింది.

## సాహసం కాదు...నిస్సహాయత !

**విజయవాడ ఏప్రిల్ 13:** అది జనం రద్దీగా ఉన్న కలెక్టరేట్ హాల్.. గ్రీవెన్స్ డే సందర్భంగా అధికారులంతా అర్జీలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నారు. అంతలోనే ఒక వృద్ధురాలు ముందుకు వచ్చింది. తన గోడు చెప్పుకోవడానికే వచ్చిందనుకున్న అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మూడేళ్లుగా తన చుట్టూ తిప్పుకుంటున్న వ్యవస్థపై ఆమె తన వెంట తెచ్చుకున్న కారం పొడిని విసిరి నిరసన వ్యక్తం చేసింది. ఇది అధికారులపై దాడి కంటే కూడా, తన ఆవేదనను వినే నాథుడే లేడన్న ఒక బాధితురాలి ఆక్రందనగా కనిపించింది.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాళ్లరిగేలా వేచి చూసినా న్యాయం జరగనప్పుడు, ఒక సామాన్యుడి ఆవేదన ఏ స్థాయికి చేరుతుందో చెప్పడానికి సోమవారం విజయవాడ కలెక్టరేట్‌లో జరిగిన ఘటనే నిదర్శనం. నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన వృద్ధురాలు లక్ష్మీ తులసి, నేషనల్ హైవే విస్తరణలో తనకున్న కొద్దిపాటి భూమిని కోల్పోయింది. ప్రభుత్వం భూమిని తీసుకుంది కానీ, దానికి రావాల్సిన పరిహారాన్ని మాత్రం ఫైళ్లలోనే మగ్గనిచ్చింది.

**పరిహారం కోసం పోరు**

గత 36 నెలలుగా కలెక్టరేట్ మెట్లు ఎక్కుతున్నా, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఆమెకు సమాధానం చెప్పేవారు కరువయ్యారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఆమె, అధికారుల నిర్లక్ష్య సమాధానంతో ఒక్కసారిగా ఆగ్రహానికి గురైంది. తన వెంట తెచ్చుకున్న కారం పొడిని అధికారులపై విసిరి, తన నిరసనను వినూత్నంగా, ఆవేశంగా చాటింది.

**స్పందించిన యంత్రాంగం:** భద్రతా సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకున్నప్పటికీ, ఆమె కన్నీటి గాథ అక్కడున్న వారందరినీ కదిలించింది. "నా భూమి పోయింది.. పరిహారం రావడం లేదు.. చావమంటారా?" అంటూ ఆమె వేసిన ప్రశ్న అధికారులను ఆత్మరక్షణలో పడేసింది. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, తక్షణం రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు 'ఎల్-1' గండం

వివాదాస్పద నిషేధిత జాబితాలో లేదని ఈ ముగ్గురూ ధృవీకరించాల్సి ఉంటుంది. అయితే, ఒక శాఖ అధికారి వచ్చినప్పుడు మరో శాఖ వారు అందుబాటులో ఉండకపోవడంతో ఫైళ్లుపెండింగ్‌లో పడిపోతున్నాయి. ఈ విభాగాల మధ్య సమన్వయ లోపం దరఖాస్తుదారులకు శాపంగా మారింది. తమ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియక దరఖాస్తుదారులు అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు.

**ఆదాయంపై 'ప్రణాళిక లోపం' నీడ..**

ఎల్ఆర్ఎస్ ద్వారా దాదాపు వెయ్యి కోట్ల రూపాయల రాబడి వస్తుందని హెచ్ఎండీఏ అంచనా వేసింది. కానీ, క్షేత్రస్థాయిలో నెలకొన్న ప్రతిష్టంభన కారణంగా ఇప్పటివరకు కేవలం రూ. 260 కోట్ల ఆదాయం మాత్రమే ప్రభుత్వ ఖజానాకు చేరింది. 2.02 లక్షల మంది దరఖాస్తుదారులకు ఫీజుల సమాచారం అందినప్పటికీ, పనుల పురోగతిపై నమ్మకం లేకనో లేదా ఇతర కారణాల వల్లనో కేవలం 85,499 మంది మాత్రమే ఫీజులు చెల్లించారు. ఇంకా సుమారు 1.50 లక్షల మంది దరఖాస్తుదారులు ఫీజులు చెల్లించాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం 32,046 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కావడం గమనార్హం.

**పాత నిబంధనల భారంతో ఇబ్బందులు**

2020 ఆగస్టు 26 నాటికి రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లకే ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, ప్లాట్లలో కొంత భాగాన్ని విక్రయించిన సందర్భాల్లో నిబంధనల చిక్కులు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు, గతంలో 300 గజాలకు రుసుం చెల్లించి, అందులో కొంత భాగం విక్రయించినా.. ఇప్పుడు మొత్తం 300 గజాలకు ఫీజు కట్టాలని అధికారులు నిబంధన విధిస్తున్నారు. ఇది దరఖాస్తుదారులకు భారంగా మారింది.

**మరి పరిష్కారం ఏమిటి?**

ప్రభుత్వం గతేడాది నుంచి 25 శాతం రాయితీతో ఓటీఎస్ (వన్ టైమ్ సెటిల్మెంట్)ను అమలు చేస్తోంది. ఒకవేళ మీ దరఖాస్తు తిరస్కరణకు గురైతే, ఆ తేదీ నుంచి వారం రోజుల్లోగా అప్పిలేట్ కమిటీకి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. దరఖాస్తుదారులు తమ అప్లికేషన్ ఏ స్థాయిలో ఉందో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# హైడ్రా దూకుడుకు హైకోర్టు బ్రేక్

**హైదరాబాద్ ఏప్రిల్ 13 :** తెలంగాణలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన 'హైడ్రా'కు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఏకపక్షంగా భవనాలను కూల్చివేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. హైడ్రా విధులకు సంబంధించి స్పష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధివిధానాలు లేదా గైడ్‌లైన్స్‌ను కోర్టు ముందుంచే వరకు కూల్చివేతలు చేపట్టరాదని సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**దిగ్భ్రాంతి కలిగించేలా హైడ్రా చర్యలు!**

సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ గ్రామంలో రైతు ఎంఏ షరీఫ్ ఆస్తిని తెల్లవారుజామున 4:30 గంటలకే వందలాది మంది సిబ్బందితో వెళ్లి కూల్చివేయడాన్ని జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం తప్పుబట్టింది. యుద్ధ వాతావరణాన్ని తలపిస్తూ నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడంపై న్యాయమూర్తి విస్మయం వ్యక్తం చేశారు."అది అక్రమ నిర్మాణమే అని హైడ్రా భావించినా.. సుప్రీంకోర్టు మరియు హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం నోటీసు ఇవ్వకుండా కూల్చడం చట్టవిరుద్ధం. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను కచ్చితంగా అమలు చేయాల్సిందే" అని కోర్టు స్పష్టం చేసింది.

**అధికారులు అప్పుడు నిద్రపోతున్నారా?**

అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల తీరును హైకోర్టు తీవ్రంగా ఎండగట్టింది."భవనం నిర్మిస్తున్నప్పుడు అధికారులు ఏం చేస్తున్నారు? కళ్లు మూసుకుని ఉంటేనే ఇలా అక్రమ నిర్మాణాలు వెలుస్తాయి. అధికారులు అప్పుడే మేల్కొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు." భవనం పూర్తయ్యే వరకు మౌనంగా ఉండి, ఇప్పుడు అకస్మాత్తుగా 'అనధికార నిర్మాణం' అంటూ కూల్చివేయడం ఏమిటని న్యాయమూర్తి నిలదీశారు.



**హైకోర్టు కీలక ఆదేశాలు**

మార్గదర్శకాలు తప్పనిసరి: హైడ్రా ఏ చట్టం కింద పనిచేస్తోంది? ఏ నిబంధనలు అనుసరిస్తోంది? అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఇచ్చే వరకు కూల్చివేతలు నిలిపివేయాలి.

బలవంతపు చర్యలు వద్దు: అంతర్గత రహదారులు, ప్రహరీల తొలగింపు, భూముల స్వాధీనం విషయంలో బలవంతపు చర్యలు చేపట్టరాదు.

మినహాయింపు:అయితే, చెరువులు, నాలాలు, నీటి వనరులు మరియు ప్రజా రహదారుల పునరుద్ధరణ కోసం చేపట్టే రక్షణ చర్యలకు ఈ ఉత్తర్వులు అడ్డంకి కాబోవని కోర్టు స్పష్టం చేసింది.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి ముందుకు రండి

**- హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణకే**

**- గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం**

**- పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్**

**పటాన్ చెరు, ఏప్రిల్ 13,(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ కోరారు. సోమవారం భానూర్, నందిగామ గ్రామాల్లో బిడిఎల్ సీఐ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అర్రి వ్ అలైవ్ అనే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లు శాంతయ్య, విక్రమ్ గౌడ్ ల అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా భానూర్ లో యముడి వేషంలో ఉన్న నటుడితో రోడ్డు పై హెల్మెట్ లేకుండ ప్రయాణిస్తున్న వాహన దారులకు రోడ్డు ప్రమాదాలు, వాటి నష్టాలు తెలియజేశారు. హెల్మెట్ లేని వారికి గులాబీ పూలు ఇచ్చి ఇకమీదట హెల్మెట్ ధరిస్తామని హామీ తీసుకున్నారు. గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. నూతనంగా రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అర్రివ్ అలైవ్ కార్యక్రమం చేస్తున్నాం అన్నారు. ప్రతి ఒక్కరి ప్రాణాలు విలువైనవన్నారు. ఇప్పుడు అనారోగ్యాలతో మరణించేవారికంటే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. ఎక్కువగా హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలకు గురై కుటుంబాలకు భారంగా మారుతున్నారన్నారం. ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాలతో నష్టపోతున్నాయన్నారు. రోడ్డు పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి సమస్యను పరిష్కరిస్తాం అన్నారు. వివిధ శాఖలతో మాట్లాడి రోడ్డు పై గుంతలు పూడిస్తాం అన్నారు. సీఐ విజయ్ కృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు గ్రామాల్లో కమిటీలు సహకరిస్తాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వద్దని సూచించారు. యువత రోడ్డు పై 360 డిగ్రీలు చూసుకుంటూ వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో యాదగిరి, కార్యదర్శులు రాజేందర్, రవికుమార్, బిడిఎల్ పోలీసు బృందం పాల్గొన్నది.






# వడియారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## సర్పంచ్ సాయి కుమార్ గౌడ్

**చేగుంట ఏప్రిల్ 13 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం రైతులకు మద్దతు ధరతో పాటు పారదర్శకంగా చెల్లింపులు అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామీణ రైతులకు పెద్ద ఊరటనిస్తున్నాయని వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ తెలిపారు.సోమవారం మండలంలోని వడియారం గ్రామంలో ఐకేపీ, సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాలను సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోస పోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ,సొసైటీల ద్వారా సెంటర్లను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం లో తేమ శాతం 17కి మించకుండా ఉండాలని బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు.తూకం వేసిన తర్వాత ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖతాల్లో డబ్బులుజమ చేయడం జరుగుతుందన్నారు. ఎ గ్రేడ్ రకం మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 తో పాటు సన్న రకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట సొసైటీ సీఈఓ సందీప్, పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి, ఐకేపీ సీసీ శ్వేతా, డైరెక్టర్ రమేష్, పాలకవర్గ సభ్యులు గయాజ్, అనిల్, గ్రామ నాయకులు రాజు, నదీమ్ ,మహేష్ నిర్వహకులు అశోక్, లక్ష్మణ్ రైతులు తదితులున్నారు.






# అయ్యమ్మ చెరువుకు కాలుష్య కాటు.. ఎమ్మెల్యే జీఎంఆర్ ఆగ్రహం!

**తీరు మార్చుకోకపోతే పరిశ్రమలు మూసుకోవాల్సిందే:**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అల్టిమేటం**

**జిన్నారం, ఏప్రిల్ 13,(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

"ప్రజలకు ఉపాధి దొరుకుతుందని పరిశ్రమలకు స్వాగతం పలికితే.. అవే పరిశ్రమలు నేడు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. రసాయన విషాన్ని వదులుతూ ప్రకృతిని ధ్వంసం చేస్తే సహించేది లేదు. అధికారుల నిర్లక్ష్యం వీడాలి, లేదంటే కఠిన చర్యలు తప్పవు" అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కట్టపైనే వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న చెరువును పరిశీలించి, అక్కడి భయంకర పరిస్థితులపై అధికారులను నిలదీశారు.

ముఖ్య అంశాలు:

అధికారులపై నిప్పులు: కాలుష్యాన్ని అరికట్టడంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , నీటి పారుదల శాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

ప్రజల ఆవేదన: చెరువు కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి భయంకర వ్యాధులు సోకుతున్నాయని, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిద్రమవుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే ముందు కన్నీరు పెట్టుకున్నారు.

14 పరిశ్రమలపై ఫిర్యాదు: నిబంధనలు ఉల్లంఘిస్తున్న 14 పరిశ్రమలను గుర్తించామని, వాటిపై ప్రభుత్వానికి నివేదిక పంపి సీజ్ చేయిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

శాశ్వత పరిష్కార మార్గాలు:

కాలుష్య సమస్య నివారణకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఈ క్రింది ప్రణాళికను ప్రకటించారు:

పైపులైన్ నిర్మాణం: చెట్ల పోతారం నుండి నక్క వాగు వరకు సుమారు 6 ఫీట్ల డయా కలిగిన భారీ పైపులైన్ నిర్మించి, కాలుష్య జలాలు చెరువుల్లోకి చేరకుండా చర్యలు తీసుకోవడం.

2 చెరువు ప్రక్షాళన: ప్రస్తుతం అయ్యమ్మ చెరువులో ఉన్న కాలుష్య జలాలను పూర్తిగా తొలగించి, చెరువును శుద్ధి చేయడం.

3 ఫెన్సింగ్: చెరువు పరిధిలోకి పశువులు వెళ్లకుండా, ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.

"ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు. పరిశ్రమల యాజమాన్యాలు లాభాల కోసం ప్రజల జీవితాలతో ఆడుకోవద్దు. ఇకపై అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. నిబంధనలు అతిక్రమిస్తే ఏ పరిశ్రమనైనా తరిమికొట్టేందుకు సిద్ధం."

--- గూడెం మహిపాల్ రెడ్డి (ఎమ్మెల్యే, పటాన్‌చెరు)


ఈ కార్యక్రమంలో పి సి బి ఈఈ కుమార్ పాఠక్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మరియు ఇతర కౌన్సిలర్లు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**



**పటాన్ చెరు, ఏప్రిల్ 13,(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**చేగుంట ఏప్రిల్ 13, మెదక్ టుడే న్యూస్** చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల లో ప్రతిభ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ తెలిపారు. కళాశాలలో





చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పల్లవి కి 953, మాదేహ అస్మాన్ కు 945,కంప్యూటర్ సైన్స్ లో హేమలత 953,సారిక 931,ఎంపీసీ మొదటి సంవత్సరం నవ్య 451, ఇందుశ్రీ ,449,కార్తీక్ హెచ్ ఈ సి లో 441, మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ .ప్రతిభ సాధించిన విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# చేగుంట అమ్మయీ ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ 7 వ ర్యాంక్

**చేగుంట ఏప్రిల్ 13 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చేగుంట గ్రామనికి చెందిన తొడుపునూరి సురేష్ స్వాతి ల



కూమార్తె తొడుపునూరి తన్వి ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ 7వస్త్ర ర్యాంక్ సాధిచడం జరిగింది.మా పాప నారాయణ కళాశాల కొల్లూరు, హైదరాబాద్ లో చదివి స్టేట్ 7వ ర్యాంక్ సాధించినశీదుకు మాకు చాలా సంతోషకరంగా ఉన్నద ని కుటుంబ తెలిపారు.

## నేరాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు..

### మహిళలు, ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత అంశంగా విస్తృతంగా అవగాహన...



పుట్టపర్తి,:జిల్లావ్యాప్తంగా గ్రామాలలో రాత్రి వేళల్లో మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు.. సోమవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ పరిధిలోని గ్రామంలో (ఫ్యాక్షన్ విలేజ్) నేరాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు. సైబర్ సేఫ్టీ. రోడ్డు సేఫ్టీ. శక్తీ యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు ,డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ ఽ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంతరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100,112 కు సమాచారం అందించాలని, ఈ సందర్భంగా తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి కలెక్టరేట్ లో వెల్ బేబి షో కార్య క్రమం

పుట్టపర్తి,:శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి ప్రమీల ఆధ్వర్యంలో




పోషణ్ పక్వాడా లో భాగంగా పుట్టపర్తి కలెక్టరేట్ లో వెల్ బేబి షో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో సువర్ణ హాజరయ్యారు. మంచి పౌష్టికాహారం పెట్టడం వలన పిల్లల్లో వయస్సుకు తగిన సరైన ఎత్తు సరైన బరువుతో ఎదుగుదల వుంటుందని ఆర్డీవో సువర్ణ అన్నారు. వెల్ బే షో లో పాల్గొన్న పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలకు రెండు సంవత్సరాల వరకు చక్కెర పదార్థాలు పెట్టరాదని తక్కువ ఉప్పు తక్కువ నూనెతో వండిన పదార్థాలు ఆహారం వుండాలని సీజన్ లో లభించే పండ్లు కూరగాయలు ఆకుకూరలు పిల్లలకు ఇవ్వాలని జంక్ ఫుడ్ కి దూరంగా ఉంచాలన్నారు ,మొబైల్ స్క్రీన్ కు పిల్లలను దూరంగా ఉంచుతూ ప్రశాంతమైన వాతావరణంలో వారిని పెంచాలని ఐసిడిఎస్ పిడి ప్రమీల సూచించారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ గాయిత్రి, ఈవో కౌసల్య సాయి,పుట్టపర్తి సూపర్వైజర్ అయ్యగారి రజిత, ఓయస్ సి సమత , అంగన్వాడీ కార్యకర్తలు సులోచన,బాణీలతో, లక్ష్మి,శైలజ పాల్గొన్నారు.

## కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి

అనంతపురం:ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం వైఫ్యలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్సార్ సీపీ శ్రేణులకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ పదవులు దక్కిన పలువురు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా అనంత మాట్లాడుతూ.. సమష్టిగా పని చేస్తూ పార్టీను మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చెప్పారు. వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, రజక విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, పబ్లిసిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రత్యేక గ్రామ సభ

**చేగుంట ఏప్రిల్ 13 మెదక్ టుడే న్యూస్** మండలం రుక్మాపూర్ గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో అర్రివ్ ఽ అలివే కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి హాజరై, రోడ్ సేఫ్టీ ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రహదారి ప్రమాదాలు నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని సూచించారు.గ్రామ సర్పంచ్ శ్రీ కంచనపల్లి నవీన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కొంతమందికి హెల్మెట్లను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి జయభారత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి, ఫారెస్ట్ అధికారి, గ్రామ స్థాయి అధికారులు, వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహా ఆవిష్కరణ

### దేశసేవే నిజమైన నివాళి
### వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్
### మన ఊరు -- మన జెండా లో ధర్మవరం ముందంజ -- కార్యకర్తలకు మంత్రి అభినందనలు
### ఐదు మండలాల బీజేపీ నాయకులతో మంత్రి సమీక్ష సమావేశం

ధర్మవరం(పుట్టపర్తి ):ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఘనంగా ఆవిష్కరించి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశానికి అంకితభావంతో సేవలందించిన మహానేత అటల్ బిహారీ వాజపేయి ఆశయాలు, ఆయన నాయకత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వాజపేయి చూపిన సుస్పష్టమైన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి కృషి చేయడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గం బీజేపీ పార్టీకి చెందిన ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఇటీవల నిర్వహించిన మన ఊరు – – మన జెండా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్మవరం ముందంజలో నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల బాధ్యతల నిమిత్తం కేరళలో ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం ప్రతి కార్యకర్త ప్రధాన లక్ష్యంగా ఉండాలని, నిరంతరం సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మంత్రి సూచించారు. ప్రజలతో స్నేహభావంతో మెలుగుతూ వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# చట్టసభల్లో మహిళల పాత్ర పై సదస్సు

### అద్భుత ప్రసంగాలతో హోరెత్తిన యన్ యస్ పి ఆర్ కళాశాల

హిందూపురం:మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కై బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంగా, ఉన్నత విద్యా విభాగపు ఆదేశాల మేరకు స్థానిక ఎన్ ఎస్ పీ ఆర్ కళాశాలలో సదస్సుని నిర్వహించారు. నారీ శక్తివందన అభియాన్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం. ప్రగతి అధ్యక్షత వహించారు. మహిళా సాధికారతకై ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగానే ఈనాటి మహిళా స్వావలంబన సాధ్యమైందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళల పాత్ర తగ్గిపోవడానికి గల కారణాలు , రాజకీయ అవకాశాలు వస్తే, వివిధ హోదాల్లో మహిళా నాయకురాలిగా ఏ విధంగా రాణిస్తారు..సమాజానికి ఏ విధంగా ఉపయో గపడతారు... ఇందులో తీసుకువచ్చే సంస్కరణలు తదితర ఆరు అంశాలపై ఆరు టీములుగా దాదాపు 28 మంది విద్యార్థులు విద్యార్థులు తమ అభిప్రాయాలను వేదిక మీద కూర్చొని అద్భుతంగా ప్రసంగించడంఅభినందనీయమన్నారు. టీం లీడర్లుగా వ్యవహరించినఅధ్యాపకులను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..